



# రహస్యం

గంటి వెంకట రమణ

**''అమ్మా ఎల్.టి.సి మీద మేము యాత్రలకి వెళ్లొస్తాం'' తల్లితో చెప్పి తండ్రివైపు చూస్తూ ''నాన్నగారూ పదిహేను రోజులు లీవు అప్లై చేశారు. మీకేం కావాలో కనుక్కుందుకు వెంకట్ వస్తాడు. వురుములేని పిడుగు వార్తని అందించాడు విఠల్.**

క్షణకాలం తల్లి జానకీ తండ్రి శ్రీరామ్మూర్తీ అవాక్కయారు. మొదట తేరుకున్నది శ్రీరామ్మూర్తే. ''మాట మాత్రం చెప్పకుండా, వున్నట్లుండి ప్రయాణం ఏవిట్రా'' అని కోడలివైపు చూశాడు, '' ఏమ్మా రుక్మిణీ నీకైనా తెలుసుండాలి కదా!''

నిర్ఘాంతపోయింది రుక్మిణీ. ''అయ్యో వున్నట్లుండి నామీదా నింద వేస్తున్నారేమిటి? నాకే విషయం తెలీదు'' అని భర్తవైపు తిరిగింది. ''మీరు చేసేవన్నీ యిలాంటి పనులే. పాపం అత్తయ్యగారూ, మావయ్యగారూ




**శివాజీ సతమ్** అంటే మరాఠీ నాటకరంగంలో పెద్ద పేరున్న వ్యక్తి. టివి సీరియల్స్‌లో ఆయన అందరికీ చిరపరిచితుడు. సోనీ ఛానెల్‌లో వచ్చే సిఐడి స్పెషల్‌లో ఏడేళ్ళ నుంచి ఆయన ఎసిపి పాత్ర వేస్తున్నారు. చదువుకునే రోజుల్లో ఎన్నడూ నటించని శివాజీ, ఉద్యోగంలో చేరిన నాటినుంచి ఇప్పటివరకూ ఒకవైపు ఉద్యోగం, ఇంకోవైపు నటన కొనసాగిస్తున్నారు. *23* ఏళ్ళపాటు నటించడమంటే మాటలు కాదు. స్వతహాగా స్పోర్ట్స్‌మన్ అయిన శివాజీ మరాఠీ నాటకరంగ అభివృద్ధికి ఎంతో కృషిచేశారు. ఈరోజు దేశంలోనే మరాఠీ డ్రామాకి పెద్ద పేరుందంటే దానివెనుక శివాజీ వంటివారి కృషి ఎంతో వుంది.

నాకు తెలిసే చెప్పలేదు అనుకుంటున్నారు. ఇంత చిన్న విషయానికి అంత దాపరికం ఎందుకు?''

''ఓహ్'' తలపట్టుకున్నాడు విఠల్. ''సస్పెన్స్ అమ్మనీ, నాన్నగారినీ ఆశ్చర్యంలో ముంచెత్తుదామని, సడన్‌గా చెబితే అదో ఆనందం. ఏం నాన్నగారు'' విఠల్ తండ్రితో అన్నాడు.

''యాత్రలకైతే మేమూ వచ్చేవాళ్లం కదరా! ఎలాగోలా అందరం కలిసివెడితే అదో ముచ్చటగా వుండేది. కుటుంబ సమేతంగా వెళితే ఎంతానందం, కూడబలుక్కున్నట్లు ఇద్దరూ ఒకేసారి అన్నారు.

విఠల్ యిబ్బందిగా చూశాడు. ''ఈసారికి పోనీయమ్మా మేము వెళ్లేది తిరుపతి, షిరిడి, పుట్టపర్తి ఇంతేగదా! మనమందరం కలిసి కన్యాకుమారి వరకూ వెడదాం సరేనా? చెల్లాయి ఫామిలీని కూడా తీసుకువెళ్లచ్చు ఏమ్మా''

'' ఏమిటోరా విఠల్ నేను కాపురానికి వచ్చినప్పటినుంచి ఇప్పటి వరకూ మేమిద్దరమే ఎప్పుడూ లేమురా. మీరు వెడుతున్నారంటే గుబులుగా వుంది'' అంది జానకి.

చిన్నగా నవ్వి వూరుకున్నాడు విఠల్.

శ్రీరామ్మూర్తి గారు సిగరెట్ వెలిగించి మెల్లగా జారుకున్నాడు.

***

తలుపు గడియ పెట్టి నీళ్ల చెంబుతో లోపలికి ప్రవేశించింది రుక్మిణి. ఆ నీళ్లు అందుకుని గడగడా తాగేశాడు విఠల్. అతన్ని జరిపి తనూ చోటు చేసుకుని కూర్చుంది. క్షణం తరువాత ''అవునూ వున్నట్లుండి ఈ యాత్రలెందుకండీ'', అమాయకంగా అడిగింది.

మంచం మీద పడుకున్న విఠల్ చప్పున లేచి బాసింపీట వేసుకొని మంచం మధ్యలో కూర్చున్నాడు. ఓ గొప్ప జ్ఞాని వుపదేశించినట్లు కుడిచేతిని పైకెత్తి, ఎడం చేయి క్రిందకు దించి ఉపదేశం భంగిమలో భార్యకి సావధానంగా వివరించాడు. అదేమిటో అసంకల్పిత ప్రతికారచర్యలా రుక్మిణి చేతులు జోడించింది.

అప్పుడు చూసాడు విఠల్ ''ఓసి పిచ్చి రుక్కూ ఈ సంసారం అనే బంధం బలీయమైంది. చెట్టుకు నీళ్లు పోసినట్లు అప్పుడప్పుడు మనుషులు, బంధాల్ని బిగించాలి. లేకపోతే చెట్టు వాడిలిపోయినట్లే, మనుషుల్లో దూరం ఎక్కువౌతుంది. అది అలవాటుగా మారి నిర్వేదావస్థలో వుండిపోతారు. ముఖ్యంగా భార్య, భర్తల బంధం అనిర్వచనీయమైనది.''

''ఒక్క ముక్క అర్థం కాలేదు,'' అంది రుక్మిణి.

''మొద్దూ, రుక్మిణీ ఇదేమైనా అర్థం కాని జామెట్రీయా, నిన్నటిదాకా మన ఇంట్లో ఎవరెవరు వున్నారు.

రుక్మిణి, అయోయమంగా చూసింది. ''మీ మేనత్తా, మరిదీ, తోటికోడలు, వాళ్ల పిల్లలు, వీళ్లంతా మనింట్లోనే వుండేవారు కదండీ.''

''అదీ పాయింట్'', అమ్మ కాపురానికొచ్చినప్పటినుంచి ఈ వుమ్మడి కుటుంబం మధ్య యాంత్రికంగా రోజుల్ని గడిపేసింది. ఒకళ్ల తర్వాత ఒకరు ఇలా రోజుల్ని దొర్లించేసింది. మన ఇల్లు ఎంత పెద్దగా వుండేదని, అంతే కుటుంబ సభ్యులు కిక్కిరిసి వుండేవారు, బాబాయ్‌లు ఫారెన్ వెళ్లిపోయారు. తమ్ముడు వేరింటి కాపురం పెట్టాడు. కొడుకు ప్రయోజకుడయ్యాడని అత్తయ్య వెళ్లిపోయింది. ఈ వూళ్లోనే వుండడం వల్ల, ప్రతి సెలవలకు చెల్లి రాజేశ్వరి వచ్చేది. బావ బొంబాయి వెళ్లడంతో వాళ్ల రాక పోకలు తగ్గిపోయాయి. రుక్మిణి ఆవలింతకి చిటికేసింది ''అయితే?!'' అని అడిగింది.

''వస్తున్నా!'' విఠల్ చెప్పాడు. ''అమ్మా నాన్న ఒక్కక్షణం దగ్గర నిల్చోవడం, నా జన్మలో చూడలేదు. అమ్మ మనసులో ఏముందో, నాన్నగారు కాలాన్ని ఎలా గడిపేవారో ఆలోచిస్తే జాలేస్తుంది రుక్మిణీ''

'రుక్మిణి చిత్రంగా చూసింది అతనివైపు', ''నిజంగా నేనెప్పుడు ఆలోచించలేదండీ, మీరెంత గమనిస్తారో పాపం గదా!''

'విఠల్ భంగిమ మార్చి అమాంతం రుక్మిణి

ఒళ్లో తలపెట్టుకుని, ఆమె ముద్దు మొహం వైపు చూస్తూ ''అదీ సంగతి, అమ్మా నాన్న ఇలా అప్పుడ ప్పుడు ఆ ఫేక్షల్లో విశ్రాంతి తీసుకుంటారని యాత్ర పేరు చెప్పాను తెలిసిందా''

''చాలా మంచి పనిచేశారండి''

'' ఓ...కే లైట్ ఆర్పేయి''

చీకట్లో వాళ్లిద్దరూ ఒకటయ్యారు.

***

పడగ్గది గుమ్మం దగ్గర తటపటాయిస్తూ బొమ్మలా నిలుచుండిపోయింది జానకి. రెప్పవేయడం గూడ మరచిపోయింది. అది కొడుకు పడకగది. ఇప్పుడాగదిలో శ్రీరా మ్మూర్తి గారు డబుల్ కాట్ మంచం మీద వెల్లికిలా పడుకుని ఒక కాలు మరొక కాలు మీద వేసుకొని ఎడమచేత్తో సిగరెట్ పట్టు కొని నోటినిండా పీల్చిన పొగని 'వుఫ్... వుఫ్'మని గాలిలో వుంగరాలు వూదుతూ అరమోడ్పు కళ్లతో భార్యవైపు చూసి ఓసారి తల ఎగరేసి రమ్మని సైగ చేశాడు.

జానకి పదహారేళ్ల బాపు బొమ్మ అయిపో యింది. సిగ్గుల మొగ్గయింది. అరవైలో, ఇరవై తెచ్చుకున్న భర్తను చూసి భీతిల్లిన హరిణంలా చూసింది. తన కోసం అప్పటిక ప్పుడు బజారుకెళ్లి జరీ అంచువున్న తెల్లటి గ్లాస్కో చీర తీసుకొచ్చాడాయన. అంతటితో వూరుకున్నాడా? తెల్లటి లాల్చీ పైజామా కూడా తెచ్చుకున్నాడు. తనకిష్టమని సంపంగి పూల అత్తరు కొనుక్కొచ్చాడు. పుల్లారెడ్డి మిఠాయి ఇష్టం అని కిలోన్నర తీసుకొచ్చి, కమలాఫలాలు మధ్యలో పెట్టాడు. అంతటితో ఆగలేదు ఐస్‌క్రీం తెచ్చి ఫ్రిజ్‌లో పెట్టాడు. ఇందుకు దాదాపు పది హేను వందల రూపాయలు ఖర్చే అయివుం టుంది.' అంతలోనే ఆయన మరోసారి సైగ చేశాడు. తడబడే అడుగులతో గుమ్మం దాటింది ఆమె.

''తలుపేసేయి'' జానకికి గుండె ఆగినంత పని అయింది. శ్రీరామ్మూర్తికి సన్నని నవ్వు తెర ఇలా వచ్చి అలా వెళ్లిపోయింది. నిజానికి ఎదురుగా వున్న నిలువుటద్దంలో రాచఠీవి వొలకబోస్తున్న నల కుబేరుడూ, మన్మథుడూ ఆ క్షణాన ఆయన్ను ఆవ హించారేమో అన్నట్లు కనిపిస్తున్నాడు. జానకి దగ్గ




**లిరిల్** సబ్బు నురగల్లో ఉల్లాసంగా కని పించడంలోనూ, కాడ్బరీస్ పెర్క్ చాక్లెట్లను ముద్దు ముద్దుగా తినడంలోనూ నూటికి నూరు మార్కులు సంపాదించిన అమృతా రావ్ ఎప్పటికప్పుడు ట్యూన్ మార్చుకోవా లని సెలవిస్తోంది. లెజెండ్ ఆఫ్ ద భగత్‌సింగ్, మైన్ హూ నా, ఇష్క్ విష్క్ లాంటి హిట్ సినిమాల్లో నటించిన అమృతా రావ్... మనల్ను మనం ఎప్పటికప్పుడు మార్చుకోకుండా వెళితే అవకాశాలు రావని చెబుతోంది. ఎక్స్‌పోజింగ్, సెక్సీ పోజులు లాంటి ఇష్టం లేదని ఇంట్లో కూర్చుంటే అవ కాశాలు రావడం కష్టమేనని చెబుతోంది. అవకాశాన్ని బట్టి ఆరుగజాల చీరను కట్టాలి గాని, ఎప్పుడూ అదే కడతానంటే మాత్రం కుదరదని చెబుతోంది. దటీజ్ మై అమృతా స్టైల్ అంటోంది గడుసుగా ఈ బాలీవుడ్ సుందరి!

రకు వచ్చేసింది.

ఆయన మంచం దిగి ఆమెను జాగ్రత్తగా నడిపించుకొని తిరిగి మంచం మీద కూర్చోబెట్టాడు. జానకి రెండు చేతుల్నీ దోసిళ్ల చేసి మొహాన్ని దాచుకుంది. శ్రీరామ్మూర్తి ఆమె చెవిలో గుసగుసలాడాడు.

చక్కదనాల చుక్కలాంటి జానకి తనను తను మరచి, పరిసరాలను మరచిపోయి ఆయన బాహుబంధంలో చిక్కుకొని స్వర్గధామం చేరువకి వెళ్లిపోయింది.

శ్రీరామ్మూర్తి జీవితంలో మొదటిసారిగా పెదవి విప్పాడు.

''జానీ! ఇటువంటి రాత్రిళ్లు కూడా వుంటాయని ఇప్పటివరకూ తెలియదు. మనం సంసారమూ, పిల్లలూ, బంధువులూ, ఈ చట్రంలో చిక్కుకుపోయి, భగవంతుడు ఇచ్చిన స్వర్గసౌఖ్యాలకి దూరంగా బతికేశాం. అమూల్యమైన సమయాన్ని వృథా చేశాం. ఈ కాలం వుంది చూడు చాపక్రింద నీరులా ఎంత త్వరగా జారిపోయిందో, కన్నుమూసి తెరిచేంతలో ముప్ఫైయేళ్లు గడిచిపోయాయి. గడవబోయే పదిహేను రోజులైనా స్వర్గానికి నిచ్చెనలు వేద్దాం'' ఆయన శబ్దం చేస్తూ ముద్దాడాడు.

'జానకి ఒళ్లు ఝల్లుమంది,' ''ఎవరైనా చూస్తే'' అంది బిక్కమొహం వేసి, ముడుచుకుపోతూ, ''ఎన్నైనా చెప్పండి. తప్పు చేస్తున్నాం అనిపిస్తోంది. ఈ వయసులో రామక్రిష్ణా అనుకోకుండా ఏవిటి ఈ వెర్రివేషాలు ఏదో దొంగతనం చేస్తున్న భావం చిన్నపిల్లలమూ మనమేమైనా. కొన్ని రివాజులు వున్నాయి. వాటిని ఎదురిస్తే నవ్వుల పాలవుతాం. ఇది పద్ధతి కాదు.''

శ్రీరామ్మూర్తి పకపక నవ్వాడు. కచ్చితంగా చెప్పాలంటే నా ఇరవై రెండో ఏట విశాల్ పుట్టాడు. ఇప్పుడు నాకు యాభైరెండేళ్లు. నాకంటే నువ్వు అయిదేళ్లు చిన్నదానివి. మనం ముసలివాళ్లం కాదు. ఒకవేళ అయినా కూడా తప్పులేదు. స్వచ్ఛమైన మనసూ, శరీరంలో దారుఢ్యం, కించిత్ దైవభక్తీ వుంటే ఏదీ తప్పుగా తోచదు. జానకీ! ఆనాడు రాముడి మాట జవదాటేది కాదు ఆ జానకి. ఈనాడు ఈ రాముడి మాట జవదాటదు ఈ జానకి. ఆమె తల వొంచుకొని నిశ్శబ్దంగా వుండిపోయింది.

''యురేకా'' అని అరిచాడు ఆయన. ఆమె అదిరిపడింది.

''సారీ'' అని ''పిచ్చిదానా! ఈ వృద్ధాప్యం, అనేది శరీరానికి సంబంధించిందే కానీ మనసుకు సంబంధించింది కాదు. నా మనసిప్పుడు రెక్కలు చాచిన స్వేచ్ఛా పక్షిలా ఎగిరిపోతోంది. ఈ సమయం ఇక్కడ ఆగిపోయి, ఇలాగే గడిపేయాలని వుంది తెలుసా!'' అన్నాడు.


జానకి నివ్వెరపోయి భర్తవైపు చూసి నెమ్మదిగా చెప్పింది. ''నిజంగా తప్పు చేశామండి, మనకంటూ ఒక జీవితం వుందని తెలుసుకోలేకపోయాం. ఈ సమయంలో కూడ మిమ్మల్ని నేను సంతోషపెట్టలేక పోతున్నాను, ఆపైన క్షమించండి'' అంది తలదించుకుని.

శ్రీరామ్మూర్తి ''నో ప్రాబ్లం' అన్నాడు. జానకి నడుం వాల్చింది. ''చీకటైతే బాగుంటుందేమో'' అతను అనడం కరెంటు పోవడం రెండూ ఒకేసారి జరిగాయి. జానకి అతని మీద చేయివేసింది. విజృంభించిన శ్రీరామ్మూర్తి శోభనపు పెళ్లికొడుకయ్యాడు. ఇక జానకి మాట చెప్పనవసరం లేదు. ఆ ఇద్దరినీ రతీ, మన్మథులు చుట్టేశారు. ఆరాత్రి మరి జాగరణతో శివరాత్రి అయింది. ''రేపటి నుంచి పధ్నాలుగు రోజులు'' అని శ్రీరామ్మూర్తి జానకితో చెప్పాడు.

''రసికులే'' మనసులో వున్న భావాలకి ఒక్క మాటలో భాష్యం చెప్పింది. రెండు చేతులతో ఆమెను గుండెలమీదికి లాక్కున్నాడు అతను. కునుకు పట్టిందో లేదో కొంపలంటుకుపోయినట్లు 'క్కొక్కొరోకో' అని కోడిగొంతు చించుకుంది.

'అయ్యో తెల్లారి పోయింది' జానకి తుళ్లిపడింది. శ్రీరామ్మూర్తి బుగ్గలు సొట్టలు పడేలా నవ్వాడు.

అవిరామంగా కాలింగ్ బెల్ మోగుతుంటే కింద పడిన చీరని చప్పున చుట్టేసుకుంది జానకి పరుపు మీద దుప్పటి లాగేసి పాత దుప్పటి పరిచాడు శ్రీరామ్మూర్తి. అంతటితో వూరుకోలేదు. అక్కడున్న పళ్లూ, పాలూ ఫ్రిజ్జ్‌లోకి తోసేశాడు.




అప్పటివరకూ జరిగిన కార్యానికి ఏమాత్రం ఆనవాళ్లు లేవు, ముందు గదిలో మడత మంచం మీద వాలిపోయాడు శ్రీరామ్మూర్తి. పరచిన చాప మీద తలగడ వేసి చెదరిన జుట్టు సవరించుకొని తలుపు తీసింది జానకి.

గుమ్మంలో ''అమ్మా'' అంటూ కూతురు, ఆ పక్క అల్లుడూ, పిల్లలూ, సందడి వెంటపెట్టుకొని వచ్చారు.

జానకి ఏమీ ఎరగనట్టు, ''పిల్లలొచ్చారండీ'' అని శ్రీరామ్మూర్తిని లేపింది. అప్పుడే లేచిన వాడిలా శ్రీరామ్మూర్తి ఆవలిస్తూ బయటకి వచ్చాడు. ''రండి, రండి''! అని వాళ్లని ఆప్యాయంగా పిలిచాడు.

రాజేశ్వరి చెబుతోంది. ''అత్తయ్యగారు, మావయ్యగారూ విశ్రాంతిగా వుంటారని వాళ్లని అక్కడ వుంచి వొచ్చేశాం. వాళ్లెప్పుడూ వొంటరిగా వుండి ఎరగరు అందుకని అమ్మా! ఓ పదిహేను రోజులు ఇక్కడ వుండి వెళ్లాలనుకుంటున్నాం, సరేనా?''

''అయ్యో ఎంతమాట! మీ ఇష్టం వచ్చినన్ని రోజులు వుండండి'' అంది ఆప్యాయంగా.

జానకి అంతక్రితం జరిగినవన్నీ మరచిపోయింది. పిల్లల్ని చూసే సరికి పండగ సంబరం వచ్చేసినట్లు ఆనందపడిపోయింది. ఆపైన హడావుడే హడావుడి.

పచ్చివెలక్కాయ గొంతుక్కి అడ్డుపడినట్లయింది శ్రీరామ్మూర్తికి. అసలేమీ జరగని వాడిలా వర్తి వెర్రిమాలోకంలా ''గోవిందా! గోవిందా'' అని చేతులుపైకెత్తి దండంపెట్టాడు.

ఆ రహస్యం దాని అర్థం జానకికి మాత్రమే తెలుసు.

★